అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

కుమార్తె మృతిపై తండ్రి ఫిర్యాదు.. కేసు నమోదు



ఇల్లందకుంట, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 : ఇల్లందకుంట మండలంలో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బోయిని లింగయ్య కుమార్తె కావ్యకు సిరిసేడు గ్రామానికి చెందిన రాజశేఖర్‌తో ఎనిమిదేళ్ల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరికి రిహాన్ని, మ్యాగీ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో కావ్య రక్తం కక్కి, కళ్లు తిరిగి పడిపోయిందని, ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు భర్త సమాచారం ఇచ్చాడు. జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే కావ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తన కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి బోయిని లింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కోయలపాడులో ప్రారంభమైన భూముల రీ-సర్వే: సరిహద్దుల గుర్తింపు పనులు షురూ



మాడ్గులపల్లి, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 :

మాడ్గులపల్లి మండలంలోని కోయలపాడు గ్రామంలో సోమవారం నాడు భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామ సరిహద్దుల గుర్తింపు మరియు సరిహద్దు రాళ్ల ఏర్పాటు పనులను లాంఛనంగా మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ-సర్వే నిర్వహిస్తోందని తెలిపారు. సర్వే బృందాలకు గ్రామ రైతులు, ప్రజలు తమ భూ పత్రాలను చూపించి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, సర్వే విభాగం ఉప తనిఖీ అధికారి (డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్) శ్రీనివాస్ రెడ్డి, ఉప తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ), మండల సర్వేయర్, స్థానిక గ్రామ సర్పంచ్ మరియు కోయలపాడు గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా బోరు వేస్తున్న లారీల సీజ్ - పోలీసుల అదుపులోకి తరలింపు



మాడుగులపలి, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 : మండలంలోని తోపుచర్ల రెవెన్యూ పరిధిలో గల ఇస్కబావిగూడెం గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బోరు వేస్తున్న బోరువెల్ లారీలను రెవెన్యూ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. సోమవారం సాయంత్రం 4:00 గంటల సమయంలో ఇస్కబావిగూడెం గ్రామానికి చెందిన పుట్ట రాజయ్య (తండ్రి: చంద్రయ్య) అనే రైతు తన వ్యవసాయ పొలంలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా బోరు వేయిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు అక్రమంగా బోరు తవ్వుతున్న వాహనాలను నిలిపివేసి, వాటిని స్వాధీనం చేసుకుని పోలీసు కస్టడీకి అప్పగించారు. పట్టుబడిన బోరువెల్ లారీలు పుల్లెమెల యాదయ్య మరియు గుడిపల్లి వెంకటరెడ్డిలకు చెందినవిగా ప్రాథమిక విచారణలో గుర్తించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సదరు వాహన యజమానులపై మరియు సంబంధిత వ్యక్తులపై (వాల్టా చట్టం) ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మాడుగులపల్లి తహసీల్దార్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా బోర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

ఘనంగా మాడ్గులలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మాడ్గుల, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 :

మండల కేంద్రమైన మాడుగులలో రేవంత్ మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముదేంటి రజితదేవయ్య గౌడ్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అన్నపాక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ మిద్దె రాములు నాయకులు అరవిందు గౌడ్, మైసయ్య, మక్తలా కృష్ణయ్య, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు కాలువ ముసుగులో మురుగునీటి మళ్లింపు కుట్ర

పొందేన్‌వాగు నాలాను మురుగుమయం చేసేలా సిఎంసి ప్రతిపాదనలు
పనులు నిలిపివేసి స్వతంత్ర సాంకేతిక విచారణ చేపట్టాలని పరిరక్షణ సమితి డిమాండ్



గండిపేట్, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 : వర్షపు నీటి కాలువ పేరుతో మురుగునీటిని పొందేన్‌వాగు నాలాలోకి మళ్లించేలా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సిఎంసి)ప్రతిపాదనలు రూపొందించిందని పొందేన్‌వాగు పరిరక్షణ సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.వర్షపు నీరు వెళ్లాల్సిన నాలాను మురుగునీటి పారుదలకు వినియోగించేలా వ్యవహరిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. యాంబియన్స్ కోర్ట్‌యార్డ్ నుంచి పొందేన్‌వాగు నాలా వరకు ప్రతిపాదించిన వెడల్పాటి పైప్‌లైన్‌ను వర్షపు నీటి కాలువగా పేర్కొంటున్నప్పటికీ,దాని అసలు ఉద్దేశ్యం,డిజైన్,సాంకేతిక అనుమతులపై అనేక సందేహాలు ఉన్నాయని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు.వర్షపు కాలువ ముసుగులో భూగర్భ మురుగునీటి పారుదలకు మార్గం సుగమం చేస్తే నాలా సహజ స్వరూపం దెబ్బతినడమే కాకుండా పరిసర ప్రాంతాల పర్యావరణానికి నష్టం కలుగుతుందని హెచ్చరించారు.గతంలో గోల్డెన్ టెంపుల్,లక్ష్మీనగర్ కాలనీ,అంజలి గార్డెన్స్, అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నంబర్ 30 ప్రాంతాల్లోనూ ఇలాంటి వ్యవహారాలు చోటుచేసుకున్నాయని,గత ఫిర్యాదులపై జవాబుదారీతనం చూపకుండా మరో వివాదాస్పద ప్రతిపాదనతో ఇంజనీరింగ్ విభాగం ముందుకు సాగడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు.ప్రజల అభ్యంతరాలను పక్కనపెట్టి పనులు చేపడితే పొందేన్‌వాగు నాలా ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిపాదిత పైప్‌లైన్ అసలు ఉద్దేశ్యం, డిజైన్,సాంకేతిక అనుమతులపై స్వతంత్రంగా సమగ్ర పరిశీలన పూర్తయ్యే వరకు పనులను నిలిపివేయాలని, పంచవటి కాలనీ నుంచి శ్రీరామ్ నగర్ కాలనీ వరకు బాక్స్ డ్రెయిన్ పనులను మాత్రం కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రజావాణిలో సిఎంసి కమిషనర్ సృజనకు పొందేన్‌వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వ్రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్ రావు,సతీష్ కుమార్, భాను చందర్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక

కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ఆదిభట్ల, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ మండలం పడ్మటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ నాయకులు ముత్తాని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ముత్తాని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండో వార్డు సభ్యుడు దాసరి అంబయ్య యాదవ్, ఏడో వార్డు సభ్యురాలు పల్లె సుజాత రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, వంశీ వర్ధన్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో అగ్నిప్రమాదం.. రికార్డులకు నష్టం లేదు!





చేవెళ్ల, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న పాత పట్వారి కార్యాలయ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రస్తుతం ఈ భవనాన్ని రెవెన్యూ శాఖకు సంబంధించిన పాత సామగ్రి, పత్రాలు భద్రపరిచే స్టోరేజీ గదిగా వినియోగిస్తున్నారు.

పాత పట్వారి కార్యాలయంలో మంటలు.. వ్యర్థ కాగితాలే దగ్ధం
రైతుల భూ రికార్డులు భద్రం.. స్పష్టం చేసిన తహసీల్దార్

మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం నుంచి పెద్దఎత్తున పొగలు వెలువడ్డాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.అర్ధరాత్రి వేళ పాత ప్రభుత్వ భవనంలో మంటలు చెలరేగడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణమా? లేక మరేదైనా కారణమా? అనేది విచారణలో తేలాల్సి ఉంది. తొలుత పాత భూ రికార్డులు దగ్ధమైనట్లు ప్రచారం జరగడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అయితే తహసీల్దార్ వివరణతో రైతులకు సంబంధించిన భూ రికార్డులు సురక్షితంగా ఉన్నట్లు స్పష్టత వచ్చింది

రికార్డులకు నష్టం జరగలేదు– చేవెళ్ల తహసిల్దార్ బి. కృష్ణయ్య

అగ్నిప్రమాదంపై చేవెళ్ల తహసీల్దార్ స్పందిస్తూ.. ఈ ఘటనలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పాత భూ రికార్డులు, కీలక ప్రభుత్వ పత్రాలకు ఎలాంటి నష్టం జరగలేదని స్పష్టం చేశారు. భవనంలో ఉన్న పనికిరాని ఖాళీ కాగితాలు,వ్యర్థ పేపర్లు మాత్రమే మంటల్లో కాలిపోయాయని తెలిపారు.రైతులకు సంబంధించిన భూ రికార్డులు,ఆస్తుల వివరాలు పూర్తిగా భద్రంగా ఉన్నాయని,ఎలాంటి నష్టం వాటిల్లలేదని పేర్కొన్నారు.ఈ ఘటనపై రైతులు,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు.

సేవారత్న జాతీయ అవార్డుకు ఆకుల సిద్దప్ప ఎంపిక

నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం



రంగారెడ్డి, జాతీయ వార్తా ప్రపంచం, నవంబర్ 09 : సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న చౌదూర్‌కు చెందిన ఆకుల సిద్దప్ప ప్రతిష్టాత్మకమైన సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా సెలక్షన్ లెటర్‌ను అందుకున్నారు.ఈ అవార్డును నవంబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్న 20వ జాతీయ సదస్సులో ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.సామాజిక సేవ, సమాజ అభ్యున్నతి, ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించడంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ స్థాయిలో ఈ అవార్డులను అందజేస్తోంది. ఈ నేపథ్యంలో ఆకుల సిద్దప్ప సేవలను గుర్తించి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర నాయకులు మల్లగళ్ల మల్లేష్, కోటేశ్వరరావు, విష్ణువర్ధన్, అవార్డుల ఎంపిక కమిటీ సభ్యులు, ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు, పలువురు సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవార్డుకు ఎంపికైన ఆకుల సిద్దప్పను పలువురు అభినందించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

బహిరంగ ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా నా క్లయింట్ శ్రీ పోలె బాలయ్య తండ్రి బాలయ్య, నివాసం: మహబూబ్‌నగర్ టౌన్ & మం।, మహబూబ్‌నగర్ జిల్లా-509001 వారు మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ & మం।, ఎనుగొండ గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 163లో మొత్తం 240.00 చ।గ।ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 417ఎంబజి పై ఉన్న 430.62 చ।అ।ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా కు సంబంధించిన రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 3021/1994, 2810/1991 & 2360/1991 ప్రకారం గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు పోగొట్టుకోవడమైనది/ కనబడుటలేదు మరియు వెతికినను కనబడలేదు.

ఇందుకు సంబంధించి పైన రిఫర్ చేసిన డాక్యుమెంట్లు మరియు/లేదా సదరు ఆస్తి లేదా ఏదైన భాగమునకు సంబంధించి ఎవరైన వ్యక్తిలేక్తులకు క్లయిము లేదా ఆసక్తి లేదా అభ్యంతరములున్నచో ఈ నోటీసు తేది నుండి 7 రోజులలోగా తగిన సాక్ష్యములతో తెలియజేయవలసిందిగా కోరడమైనది.

తేది: 09/11/2026 ఆర్ శ్రీశైలం
న్యాయవాది
నివాసం: డి.నెం. 14-3-35/2, అయోధ్యనగర్ కాలనీ, మహబూబ్‌నగర్ జిల్లా-509001.

UNIPRO Technologies Limited
503బి, 5వ అంతస్తు, మహేశ్వరి ఛాంబర్స్, సోమాజిగూడ, హైదరాబాద్ - 500082.
ఫోన్: +91 9494351116, ఇ-మెయిల్: info@uniprolimited.com (BSE Code: 540189)
CIN: L72200TG1985PLC005615, GST: 36AAACU5103F2ZQ

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాలు

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగులేషన్ 33 ప్రకారం 30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాలను యూనిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్ ('యూనిప్రో') యొక్క స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేయడం జరిగింది. ఆర్థిక ఫలితాలు యూనిప్రో వెబ్‌సైట్ www.uniprolimited.comలో మరియు అలాగే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.comలో అందుబాటులో ఉన్నాయి.
30 సెప్టెంబర్, 2026తో ముగిసిన Q2 FY 2026-27 ఫలితాలను యాక్సెస్ చేయడానికి, దయచేసి క్రింది క్విక్ రెస్పాన్స్ (QR) కోడ్‌ను స్కాన్ చేయండి:

యునిప్రో టెక్నాలజీస్ లిమిటెడ్ తరపున
వెంకట రమణా రెడ్డి దండు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02957936

NORTHERN ARC
నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటి-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం గ్రామ, తారామణి, చెన్నై-600113.

(రూల్ -8(1)) స్వాధీనత ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది: **03 జూన్, 2025తో** జారీ చేసిన **డిమాండ్ నోటీసు ప్రకారము (1) వెల్దండి నర్సింహారాములు (రుణగ్రహీత),** చిరునామా: ఇంటి నెం: 4-113, రంగాపురం, మొగుళ్లపల్లి, పర్మాల్, వరంగల్-506164, మరియు ఇక్కడ కూడా: గ్రా।। రంగాపురం మం।, మొగుళ్లపల్లి, బిసి కాలనీ భూపాలపల్లి, జయశంకర్, భూపాలపల్లి, తెలంగాణ-506366. **(2) వెల్దండి జమున (సహ-రుణగ్రహీత), (3) శ్రీ సాయి బాబా కమ్యూనికేషన్స్,** గ్రా।। రంగాపురం మం।, మొగుళ్లపల్లి, బిసి కాలనీ, భూపాలపల్లి, జయశంకర్, భూపాలపల్లి తెలంగాణ-506366 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **08 మే, 2025 నాటికి రూ. 37,28,524/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై నాలుగు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.
కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **తేది: 24 అక్టోబర్, 2026**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారు/ సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారు/సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి చెందవలసిన బకాయి మొత్తం **08 మే, 2025 నాటికి రూ. 37,28,524/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై నాలుగు మాత్రమే)** మరియు ఖర్చులు మొ।।గు।। వాటి క్రింద వర్తించును.

షెడ్యూల్ 'సి'
తనఖా ఆస్తి వివరణ -1

సబ్-రిజిస్ట్రార్ భూపాల్‌పల్లి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా జయశంకర్ మరియు జయశంకర్ భూపాల్‌పల్లి, మొగుళ్లపల్లి మం।, రంగాపురం రెవెన్యూ గ్రా। వద్ద 410.11 చ।గ।।లు లేదా 342.90 చ।మీ।।ల విస్తీర్ణములో 747.00 చ।అ।।ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఇంటి నెం. 4-113 గల ఖాళీ స్థలం ఆస్తితో కూడిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత యొక్క ఖాళీ స్థలం, పడమర: సి.సి. రోడ్డు. ఉత్తరం: దాత యొక్క ఇల్లు, దక్షిణం: పి. చంద్రయ్యకు యొక్క ఖాళీ ప్లాటు.

తనఖా ఆస్తి వివరణ -2

సబ్-రిజిస్ట్రార్ పర్మాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా జయశంకర్ మరియు పర్మాల్ మున్సిపాలిటీ పరిధిలోని హన్మకొండ జిల్లా, పర్మాల్ మం।, మాదారం రెవెన్యూ శివారు వద్ద ఎస్. నెం. 611, 55.6 చ।గ।।లు లేదా 42.406 చ।మీ।।ల విస్తీర్ణములో 361.80 చ।అ।।ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఇంటి నెం. 3-1005 గల ఖాళీ స్థలం ఆస్తితో కూడిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పాలకుర్తి సదానందం యొక్క ఇల్లు, పడమర: మున్సిపాలిటీ రోడ్డు, ఉత్తరం: క్యాథం కోటయ్య ఉమ్మడి గోడ యొక్క గృహము ఇంటి నెం. 3-1004, దక్షిణం: కొత్తగట్టు విశాలాక్షి ఉమ్మడి గోడ యొక్క గృహము ఇంటి నెం. 3-1006.

తేది: 07 నవంబర్, 2026 అధీకృత అధికారి
ప్రదేశం: వరంగల్ నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ తరపున

NORTHERN ARC Investments
నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటీ-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం గ్రామం, తారామణి, చెన్నై - 600113, తమిళనాడు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ పట్టికలోని పేరా నెం.1లో తెలిపిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు అయిన మీరు, మీ స్థిరాస్తిని తనఖా పెట్టడం ద్వారా నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ నుండి రుణాలను వినియోగించుకున్నారు. మీరందరూ చేసిన డిఫాల్ట్‌ల ఫలితంగా, మీ రుణ ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు మరియు SARFAESI చట్టం క్రింద నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉండటంతో మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, నోటీసులలో తెలిపిన మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ వారికి మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టముగా తెలుపబడి ఉన్నవి. చెల్లింపు తేదీ వరకు సదరు మొత్తం పై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కూడా వర్తిస్తాయని గమనించగలరు.

1) దరఖాస్తుదారు సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు తనఖాదారు పేరు:
1(ఎ) శ్రీ ఎజ్జరాతి నాగేశ్వర్ రావు, ఇం.నం:-25-8-312, బాపూజీ నగర్, కాజీపేట, హన్మకొండ, వరంగల్- తెలంగాణ- 506003.
1(బి) శ్రీ ఎజ్జరాతి నాగేశ్వర్ రావు, ఇం.నెం. 25-9-122, బాపూజీ నగర్, కాజీపేట మండలం, హన్మకొండ, వరంగల్ తెలంగాణ- 506003
2 (ఎ). శ్రీమతి మాలకుమ్మరి అశ్విని, ఇం.నం:-25-8-312, బాపూజీ నగర్, కాజీపేట్, హన్మకొండ, వరంగల్- తెలంగాణ- 506003.
2(ఎ). శ్రీమతి మాలకుమ్మరి అశ్విని, ఇంటి నెం.25-9-122, బాపూజీ నగర్, కాజీపేట మండలం, హనుమకొండ, వరంగల్- తెలంగాణ- 506003
2) రుణ వివరాలు (పంపిణీ / ఎస్‌పిఎ & నోటీసు తేదీ / బకాయి మొత్తం):
(ఎ) రుణ ఖాతా నెం. 102005935793కి సంబంధించి మొత్తం **రూ.20,95,463/-** (ఇరవై లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) **(బి) నిరర్థక ఆస్తి తేది:** 03 జనవరి, 2026, **(సి) డిమాండ్ నోటీసు తేదీ:** 07 నవంబర్ 2026, **రుణ ఖాతా నెం.102005935793** యొక్క బకాయి మొత్తం 07 నవంబర్, 2026 నాటికి **రూ.25,41,427.00/-** (ఇరవై ఐదు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు పైన తెలిపిన మొత్తంపై అంగీకరించిన రేటు ప్రకారం భవిష్యత్ వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరా.
3) షెడ్యూల్ 'సి': తనఖా ఆస్తి యొక్క వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా హనుమకొండ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరంగల్ (ఆర్‌ఓ) పరిధిలోని మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా, కాజీపేట్ మండలం, బాపూజీ నగర్ వద్ద ఉన్న జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 25-9-122 గల 1116.00 చ.అ.ల ఎం.టైల్స్ ప్లింత్ ఏరియా మరియు 720.00 చ.అ.ల ఆర్‌సిసి జి/ఎఫ్ ప్లింత్ ఏరియాతో 480.000 చ..గ.లల ఏదా 401.01 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశముతో నివాస ఆర్‌సిసి మరియు ఎం టైల్స్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి పడమర: షేక్ మహబూబ్ యొక్క ఇంటి నెం.25-9-121 ఉత్తరం: కాజీపేట నుండి హైదరాబాద్ రోడ్డు దక్షిణం: ఇతరుల ప్లాట్.

ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు అంగీకరించిన రేటు పంతున తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు, ఛార్జీలు మరియు అనుషంగిక ఖర్చులతో పాటు పై పట్టికలో తెలిపిన వివరాల ప్రకారం మొత్తాన్ని కలుపుకొని చెల్లించవల్సిందిగా మీరు కోరబడుతున్నారు, విఫలమైనచో నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్‌కు రావల్సిన మొత్తాన్ని విడిపించుకొనుటకు పైన తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి పై SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు 14 క్రింద త